మెల్లగా లోపలకు వెళ్లాడు సుందరం. గది లోపల కదులుతున్న దృశ్యాన్ని చూస్తూ, స్టెతస్కోపున్న కుడి చేతిని నుండెమీదకు లాక్కుని ఎడమ చేతితో దాన్ని వదులుగా బిగించి ఓరగా భుజాన్ని ఆన్చాడు తెల్లని నున్నటి గోడకు.

ఆలికిడి విని హార్టుపే షెంటుకి ఆనుకున్న 'కార్టిసోన్' ఇంజక్షన్నాపి తల ఎత్తి సుందరాన్ని చూచింది ఆ యువతి — డాక్టర్. ముఖం ఉత్సాహంతో వెడల్పయింది కండ్ల పెద్దవివై ముఖాన్నంతా పరుచుకున్నాయి. ఆనందం కన్నులనిండా. "హలో సుందరం! ఎప్పుడు రావటం?" నిటారుగా నిలుచుని అడిగింది సత్యవతి.

"నిన్న రాత్రి వచ్చాను". పెదవులపై నవ్వుగా అలవోకగా చిరునవ్వు మెరుస్తుండగా బదులు పలికాడు సుందరం.

"నిన్న రాత్రినగా వచ్చి...మరి ఇంటికి రాలేదేం?" సత్యవతి ముఖంలో కోపం ద్యోతకమైంది. నవ్వాడు సుందరం. "ముందు చేతిలో పనిచేయ్. తరవాత మాట్లాడుకుందాం తీరిగ్గా". మృదువుగా పలికి వరండామీది కొచ్చాడు సుందరం.

హాస్పిటలు వరండా నుండి చూస్తూంటే పట్టణ విహార స్థలం కనిపిస్తుంది. నిర్మానుష్యంగా ఉంది.. ఎవరో ముదుసలి చెట్టుకింద పరుండి కాళ్ళూపుతున్నాడు. దూరంగా టవర్ క్లాక్ 11 గంటలు చూపిస్తూంది. తన గడియారం చూసుకున్నాడు సుందరం. వీధులు జనశూన్యమై వలుచబడు తున్నాయి ఎండవేడిమికి.

"ఆ ... ఇప్పుడు చెప్పు విశేషాలు. ఎప్పుడు రావటం? రావటంతోనే కనిపించక పోవటానికి కారణం? ఎనుగే శాదూ? ప్రయాణంలో మరిచిపోయావా? సౌందర్యాన్నెక్కడన్నా హఠాత్తుగా కనుగొన్నావా?" చకచకా అగింది సత్యవతి అతడి కండ్లలోకి పరీక్షగా చూస్తూ.

"హాస్పిటల్ వరండాలో ఇరువురు పక్క పక్కగా నడుస్తున్నారు.

"నిన్న రాత్రి 12 గంటల కొచ్చాను. ట్రెయినంతా అనుకున్నాను నేరుగా మీ ఇంటికే వచ్చేద్దామని. రైలు ఆగే సరికి అంత దూరం వచ్చే ఓపిక లేక ఇంట్లో పక్కను కాళ్లు జాపుకున్నాను."

"ఎంతసేపు కష్టపడ్డావ్ ఈ కట్టు కథ అల్లడానికి!" ఆమె కండ్లలో కోపం.

"కట్టుకథా?"

"కాక? అసలు కథ నే చెప్పనా? ఇప్పుడా 12 గంటలయింది. అంతా నిద్ర పోతుంటారు. అందులో భార్యా భర్త లిరువురు ఒంటరిగా ఉంటున్న వారు. మంచాల్ని తనువుల్ని మధ్యఖాళీ లేనంతగా పంచుకుంటున్న ఇంత రాత్రి తనెందుకు మధ్యనని? అంటేనా?"

వరండా అంతా అలుముకున్న చెట్ల కొమ్మలు. ఎండను వరండాను వాటి నీడలు. నీడలను ఎండ పొడల మధ్య నడుస్తూ వరండా అంచున ఆగి పోయారు.

"ఆల్ రైట్. దానికేంలే గాని— మీ మామయ్య కెలా ఉంది?" అతడి మెడ మీద చెట్టు కొమ్మనుండి రాలి పాకుతున్న పురుగును చేత్తో మృదువుగా తీసేసింది సత్యవతి.

"ఆయన చనిపోయారు, సత్యవతీ." మోమును పక్కకు తిప్పుకున్నాడు సుందరం. గొంతున బాధ ధ్వనించింది. ఆయన దయ, జాలి, సానుభూతి, మంచితనం, ఆయన రూపం అంతా గుర్తుకు వచ్చి మనసున బాధ కళ్ళలో గంటలకు ఆ స్త్రీ చనిపోయింది. నీళ్లుగా తిరిగింది.

"సుందరం!" అతడి ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని తన వైపు తిప్పుకుని బాధగా చూసింది సత్యవతి. "ఎప్పుడు సుందరం?"

"నే వెళ్లిన రోజే సత్యవతి. చూపులకే నోచుకున్నాను. మాటలు దక్కలేదు. గొంతున గీర ధ్వనించింది. ఆమె చేతుల ముఖం దాచుకున్నాడు. చేతుల స్పిరిట్ల వాసన. సత్యవతి మాట్లాడ లేదు. అతడి తలను తన చేతుల మధ్య చాలా క్షణాలు అలాగే ఉంచుకుంది.

"డాక్టర్!" చటుక్కున తల ఎత్తాడు సుందరం. ఎదురుగా మేరీ, నర్సు.

"ఏన్!" ముఖాన్ని తుడుచుకుంటూ అడిగాడు సుందరం. "అక్కడో పేషెంటు కండిషన్ ఏమంత బాగా లేదు, సర్. మూర్తిగారు లేరు. శేఖరుగారింకా రాలేదు." మేరీ గబగబా చెప్పింది.

"బాగా లేదా? పద వెళదాం. క్విక్" సత్యవతి కేమీ చెప్పకుండానే పెద్ద పెద్ద అంగలేస్తూ మేరీ వెనకనే వెళ్లిపోయాడు సుందరం.

ఆ మంచం మీదున్న ముప్పై రెండేళ్ల స్త్రీని చూస్తూనే చెయి అందుకుని నాడి చూశాడు సుందరం. చాలా వీక్‌గా ఉంది. మనిషి స్పృహలో ఉన్నట్టు లేదు. ఆయాసంగా ఊపిరి తీస్తూంది. పక్కనే ఉన్న చార్టుని చూశాడు సుందరం. మేరీ అతన్నే చూస్తూ నిలుచుంది.

సుందరానికి ప్రయోజనమున్నట్లు అనిపించలేదు. తల విదిలించాడు. నర్సును ఆక్సిజన్ పెట్టమని ఇంజక్షన్ కోసం డ్రగ్సు రూములోకి వెళ్లాడు.

ఆ రోజు సాయంత్రం నాలుగ్గంటలకు ఆ స్త్రీ చనిపోయింది. మనస్ఫూర్తిగా బాధపడ్డాడు సుందరం డాక్టరుగాను, మనిషిగాను.

"నీ ఆరోగ్యానికి" గ్లాసును మిగిలిన రెండు గ్లాసులకు ఫీర్ప్ మధ్య తాకించాడు వేణుగోపాల్. వన్నె శబ్దం మధురంగా మంజులంగా ఆ పాయంకాలం ఆ ప్రదేశం మధ్య పరుచుకుంది. పెదవికి దగ్గరగా గ్లాసును తీసుకుని గ్లాసు మీదుగా బంగారం రంగులో కదులుతున్న ద్రవం మధ్యగా చూశాడు సుందరం సత్యవతిని. పసుపు పచ్చని చీరను ఒంటికి నిండుగా కప్పుకుని సోఫాలో వెనక్కు బరువుగా వాలి కాటుక నిండిన పోగకళ్లను పెద్దవి చేసి సుందరం కేసి చూసింది సత్యవతి. ఆమెకు తెలుసు. అతడలా పరిశీలనగా చూశాడంటే తనలో మరో సౌందర్యాన్ని గమనించటం, దాన్ని ఇంద్రియాల మధ్య దాచుకోవటం. అది అతడి కలవాటయిన దినచర్య. అతడి ఇంద్రియాల మధ్య అంతులేని సౌందర్యం తెరలు తెరలుగా. తన కెందుకీ మామూలు మనిషంటే ఇంత పరవశం? మాటలకు మనసుకు అర్థంకాని పరవశం? ఇది తన్నెక్కడకు లాగుతుంది?

"డల్‌గా ఉంది ఈవెనింగ్. ఎటయినా వెళదాం?" చేతుల్ని బరువుగా అసహనంగా వెనక్కు వంచింది సత్యవతి.

"లవ్"లో బంగారు పిచిక. వెళదామా?" వేణుగోపాల్ సూచన.

"థియేటర్ లోపల నగ్నప్రతిమల్ని చూడాలనా? నిర్మల కోసమా?" సత్యవతి కింద పెదవిని నవ్వు, నవ్వున పంటి నొక్కు.

లోపల ఫోను రింగవుతున్న శబ్దం. ముప్పురూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు. సత్యవతి లేచింది తను చూసి వస్తానని. వేణుగోపాల్ షెమీనా రోతికి తీసుకున్నాడు. సుందరం కాళ్లను ముందు జాపి తలను సోఫా అంచుకు ఆన్చాడు.

"సుందరం!" చేతిలో షెమీనా కింద పడేశాడు వేణు. "అడ్వకేటు ఎద్దుత్సాంత నిర్దిష్టం ఇంకోటి లేదనుకో!"

"అంటే?" సుందరం నవ్వాడు.

"ఏముంది? ముందు మన దగ్గరి కొచ్చినక్కలయింటుకు మనమీద నమ్మకం ఏర్పరుచుకునేసరికి తోక కొస్తుంది ప్రాణం తలది. ఆ తరవాత. . ."

"సుందరం!" తల తిప్పి సత్యకేసి చూశాడు సుందరం. "ఛీఫ్ రాజశేఖరం గారు నిన్ను ఫోనున పిలుస్తున్నారు."

"హాస్పిటలునుండా?"

"ఉహుం ... ఇంటినుండి."

రెడ్ కార్పెట్‌మీద నడుచుకుంటూ మెట్లకు దగ్గరగా వెళ్లాడు సుందరం.



భవరు టు డాక్టర్



– రేఖా కులకర్ణి

వలయంగా తిరిగిన మెట్లు, మెట్ల పక్కనే టేబులున టెలిఫోను.

"హలో సర్! ఇట్సమి."

"సుందరం. . . ప్రభావతిగారి టెక్చరే ఏమయింది?" చెప్పాలనుకున్న విషయం అది కాదనిపించింది సుందరానికి మరి?

"వెన్నుపూసన సెకండరాస్ సర్. బ్రెస్ట్ కాన్సర్. చాలా ముదిరిపోయింది. రాజశేఖరం ఫోనున బాధ వ్యక్తం చేశాడు. "దెన్ బెటర్ టు సెండ్ హర్ టు హైదరాబాద్ కేన్సర్ హాస్పిటల్."

"ఐ టూ కేమ్ టు దట్ స్కీమ్ కన్‌క్లూజన్."

చాలా క్షణాలు మౌనం. తరవాత రాజశేఖరంగారి దగ్గ నిశ్శబ్దాన్ని మింగేసింది.

"రేపు నీది డే డ్యూటీ గదూ సుందరం? రేపు సాయంత్రం నన్నో సారి ఇంటి దగ్గర కలవగలవా?"

కారణమర్థం కాలేదు సుందరానికి. తగినంతవరకు ఆయన ఇంటికి వెళ్ల లేదని కాదు. తను తనుగా వెళ్లలేదు. ఆయన పిలిస్తే వెళ్లింది కాదు. మరి ఇప్పుడు... "ఎస్, సర్!" తిరిగి నిశ్శబ్దం. "మీ ఆరోగ్యం ఎలా ఉంది?"

"ఎలా ఉంటుంది సుందరం? ఇది ఓల్డేజి. జబ్బు వయసుకు సంబంధించినది. శరీరానికి కాదు. మనసుకూ కాదు. వెంకటాద్రికి హైడ్రోసిల్ ఆపరేషన్ ఫిక్సనుకుంటాను. మీరు, కూడా ఎటెండుకండి."

"ఎస్. . ."

"ఆల్‌రైట్. టుమారో ఈవెనింగ్ . . ."

"రేపు సాయంత్రం విన్నింటికి రమన్నాడు గదూ?"

ఫోను పెట్టేసి వస్తున్న సుందరాన్ని చూస్తూ పలికింది సత్యవతి. వింతగా చూశాడు. "నీ కెలా తెలుసు?"

"తాయిజెల్ల." నవ్వుతూంది. ముఖమంతా నవ్వు. చర్మం పలుచనయి పచ్చటి నరాలు బయట పడినాయి.

ముడుచుకుని పడున్న ఆల్సేషియన్ డాగ్ ఒక్క ఉదుటున లేచి ఒళ్లు విదిలించు

కుని క్రూరంగా బయటి గేటు కేసి చూసింది. సుందరం గేటు తెరిచి తన వెనుక గేటు మూశాడు. సుందరాన్ని గమనించి అలవాటయిన ముఖంగా నుర్చించి తిరిగి ముడుచుకుంది, అల్సేషియన్. గేటును మేడను కలుపుతూ చక్కని దారి. దారికి రెండు వైపులా అందమైన తోట, పిటిపాంటెన్.

తలుపు నవ్వడి చేశాడు సుందరం. లోపల ఆలికిడి వినరాలేదు. మరోమారు. మరోమారు. శబ్దం చేశాడు సుందరం. అడుగుల కదలిక. ఏదో తెలుగు పాట తాలూకు హమ్మింగ్. తలుపులు తెరుచుకున్నాయి. ఎదురుగా రేణు!

"దారి తప్పిపోయి వచ్చారే?" రేణు గొంతున వ్యంగ్యం. కనురెప్పల్ని పెద్దవి చేసి వాకిలికి అడ్డుగా చేతులు బిగించింది.

"పాపి! రాజ్యలక్ష్మి మెమోరియల్ హాస్పిటల్ చీఫ్ రాజశేఖరంగారి ఇల్లు ఇది కాదా?" సుందరం గొంతున కొద్దిగా పొగరూ, అవసరం తనది కాదనే నిర్లక్ష్యమూ.

"ఫట్!" చేతులు తీసేసింది రేణు. "విన్నవులు ఇంట్లోకి రావ్వనుమాడదు. ఇన్ని రోజులకా వచ్చేది? పెద్ద నిర్లక్ష్యం నీకు. అందరూ నీ చుట్టూ తిరుగుతారని. . ."

"అది అబద్ధమని నీకు తెలుసు, రేణూ. ఎక్కడైనా భూగోళం సూర్యుని చుట్టూ తిరుగుతుంది కాని. . ."

చెవులు మూసుకుంది రేణు. "నేను మ్మనోచ్. . . ఈ భూగోళం తిరిగేది సూర్యుని చుట్టూ కాదు. సత్య చుట్టూ. అవునా? అది సరే! ఇన్నాళ్లూ సత్య కట్టేసిందా బయటకు రాకుండా?"

ఉడుకుమోత్తనంగా చూశాడు సుందరం. "నే నేం సత్య మొగుడి మనుకున్నానా కట్టి పడేస్తే ఉండేందుకు?"

"ఉహుం..." తల అడ్డంగా తిప్పింది రేణు. "కాదు. అంతకన్నా ఎక్కువే"

విశాలమైన హాలు. హాలున ఆకు పచ్చని కార్పెటు. మధ్యన మెత్తని సోఫాలు. హాలు కన్నిచోట్ల విశాలమైన కిటికీలు. నీలం రంగు కర్టెన్లు. గదికి కుడివైపున రేడియోగ్రాం. బుల్లి టేప్‌రికార్డరు.

"ఇట్స్ ఫర్ యూ." పూలను రేణు కందించాడు సుందరం. సోఫాలో కూర్చుంటూ.

"థాంక్స్. కనీసం ఇంటి కొచ్చే వేళయినా గుర్తున్నందుకు."

"ఏక్స్‌ప్టెడ్."

"ఎంత సేపయింది సుందరం, వచ్చి?" పెట్టు దిగుతూ కనిపించాడు రాజశేఖరం.

చీకటి కిరణాలు

ఇంత విశాల విశ్వనయనాల్లో
ఇన్ని వేల యుగాలుగా
వెలుగుతున్న చీకటిని
ఎంత వెర్రిగా చీదరించుకుంటున్నావు?
రాజనీతి సంచాలకమైన ధర్మనీతి ఎక్కడుంది?
కారు చీకటి కటికరంగు కాలరుమీద!
నీ హృదయంలో పారిజాతాలు విరియించే
ప్రేయసీ దృక్కు కనేమి ఏమిటి?
కాలాంజన కాంతిరేఖ!
కలుపుమొక్క మొదలు కల్పకం వరకు
చరాచర వృక్షమూలాలు ఉండేది ఎక్కడ?
మరక్షిత భూగర్భ తమస్సులో!
గ్రహతారకల గతులన్నీ ఎక్కడ?
శూన్యమైన చీకటిలో!
చీకటైనా గాలి ఓడల్లో! !
ఈ మహావాఙ్మయ తత్త్వోత్పత్తి ఎక్కడనుండి!
పరమాకాశ ఘోరాంధకార సాగరకెరటాలనుండి!
జనిత జీవరాశుల చరమానుభవం ఏమిటి?
అనిర్వచనీయ కాలమృత్యు పరిష్వంగం!
వెలుగు కోసం పరుగెత్తే నీ
వెనుకంతా ఏమిటి? — చీకటి!
వెన్నెల కింత విలువను
పెంచిందేమిటి?— చీకటి!
వేదంలో వాదంలో— చీకటి
గతంలో మతంలో— చీకటి
ప్రాణంలో కృపాణంలో— చీకటి
అంతా చీకటి! చీకటి! ! చీకటి! ! !
ఆఖరుకు— తనువులు చీకటి కడువునుండి
మమతలు చీకటి విడువునుండి
ఇంత మహత్తరమైన చీకటిని
ఎంత వెర్రిగా చీదరించుకుంటున్నావు?
నీవు నిందించే—
ద్వేషం మోసం వంచన వక్రతా
మనుమాల చుట్టూ పరిభ్రమించే
చీకటి తుమ్మెదలు
చీకటి బజార్లు
చీకటి డబ్బు
చీకటి తప్పులు
అన్నీ నీ కంటె ముందుగా విశ్వగర్భంలో
ప్రవేశించిన మహత్తులే!
అద్భుత కళాజగత్తులే! !
అయితే నీ అంతర్మూర్తి ఒక్కసారైనా
ఈ పెనుచీకటి కావలి తీరం చేరి
ఆ కాంతిగిరి శిఖరం మండి క్రిందికి చూడాలి!
అంతే కాని
అవి పొమ్మంటే పోయేవి కావు
ఆ జీవాలు నీ చేతుల్లో లేవు
కాబట్టి— పోరు లేకుండా బ్రతకదలుచుకుంటే
ఈ తమో రాజ్యానికి రా!
ఈ చీకటి కిరణాల్ని ప్రేమించు! !

—ఆచార్య తిరుమల

సుందరం సమాధానం విని పారి చెప్పాడు రాజశేఖరం, తను కొద్దిగా లేటయినందుకు.

సూర్యుడు పూర్తిగా అస్తమించాడు. అస్తమయ సూర్యుడి ఆకాశపు రంగుల్ని చూడలేని కృత్రిమమైన ప్రకృతిని వారు. నీటి పాంటెనుకు దగ్గరగా నాలుగు కుర్చీలు, టేబులు వేశాడు నౌకరు. అంగడికి సుందరానికి పార్లిక్సు అదించి, తనూ ఓ కుర్చీలో కూర్చుంది రేణు. సుందరానికి ఆ వాతావరణం అర్థం కాలేదు. మౌనంగా గ్లాసందుకున్నాడు.

అభివృద్ధి చెందని మహానగర్ ఆరంభ దశలో ఉంది. రాజశేఖరం స్కూల్లో చదువుకునే రోజులు. అప్పుడే పరిచయమయాడు రాజారావు. స్నేహం గట్టి పడింది. కాలంతో స్నేహాన్ని పెనవేస్తూ వచ్చారు. వారి స్నేహంతో తానూ, పెరుగుతూ వచ్చింది మహానగర్. వారిరువురు స్నేహంతోపాటు సంబంధాలు కలుపుకోవాలనుకున్నారు. కాని ఇరువురూ ఆడపిల్లల తండ్రులే అయారు.

రాజశేఖరం నవ్వాడు. "చాలా చిత్రంగా ఉంది కదూ సుందరం? మా ఇరువురిలో ఎవరికీ మగపిల్లలు లేకపోవటం?"

ఐదుగురాడపిల్లలకు చక్కగా చదువులు చెప్పించాడు రాజారావు. కాలం మారుతూ వేస్తూ వచ్చిన వెజ్జీ మొజ్జీ వేషాలకు కాస్తో కూస్తో కూతుళ్లకు వేర్పించాడు. అలా తప్పలేదు రాజారావుకు. మగవాళ్లు ఎంత మారి పోతున్నారో క్షణ క్షణానికీ అతడికి తెలియంది కాదు. వలుగురి కూతుళ్లకు పెండ్లిళ్లు చేశాడు రాజారావు. చివరి కూతురు గిరిజ. రాజారావు చింతంతా గిరిజను గూర్చే. ప్రపంచాన్ని గూర్చి ఏమీ తెలియని జీవదార్థం గిరిజ. రేణుతో కలిసి బి. ఎ. వరకు చదువుకుంది. గిరిజ మదిలో స్నేహితురాలు రజియా. ఆమెకు వారు మినహా మరో ప్రకృతితో పనిలేదు. రాజారావు వరుని కోసం తీవ్రంగా గాలించాడు, అన్ని విధాల మంచివాడిని, సర్దుకు పోగలవాడిని, స్త్రీ అంటే గౌరవం కలవాడిని. కాని ప్రయోజనం శూన్యం. తరుచు రాజశేఖరంతో అంటుండేవాడు: 'బలే తమాషారా రాజా! నేనూ, నా భార్యా స్వేచ్ఛగా ఫ్రీగా మూవ్ అవుతుండేవాళ్లం గదా? మిగతా వలుగురూ అంతే! దాని పోలిక ఎవరిదో అంతుబట్టం లేదు. అటు దాని బంధువుల్లోను, ఇటు నా బంధువుల్లోనూ ఇటువంటి చైతన్యం లేని జీవం లేదంటే నమ్ము. అప్పుడప్పుడు భార్యను అను అనుమానించ బుద్ధి పుడుతుంది."

అంతా వివరంగా చెప్పి కొంతసేపు ఆపాడు రాజశేఖరం. రేణు కుతూహలంగా సుందరాన్ని చూస్తూ కూర్చుంది. సుందరానికి అంతా విన్న తరవాత కొద్ది కొద్దిగా అర్థమవుతున్నట్లు తోచింది. మట్టి ముట్టించాడు రాజశేఖరం.

"అప్పుడు నువ్వు నాకు గుర్తొచ్చావు సుందరం." కొరబోయింది రాజశేఖరానికి. కొద్దిగా ఆపాడు.

"వెంటనే రాజారావుకు మాటిచ్చాను, గిరిజకు మంచి వరుడ్ని చూస్తానని. ఆ తరవాతనే నీకు విన్న కబురు చేసింది." విశ్రాంతిగా కూర్చున్నాడు శేఖరం చెప్పడం ఆయిపోయినట్లు.

రేణు టేబులుమీద గీతలు గీస్తూ ఉండిపోయింది. సుందరం చాలా క్షణాలు మౌనం మధ్య మిగిలిపోయాడు.

ఆ తరవాత మెల్లగా పలికాడు. "మారేజిని గురించి నే నింకా ఒపీనియన్‌కి రాలేదు, సర్."

"అంటే?" అర్థం కావట్లు మాశాడు రాజశేఖరం. "ఆజన్మ బ్రహ్మచారిగా ఉండాలనా? లేక ఇప్పుడేం పెళ్లనా? మరెవరినైనా ప్రేమించి ఉండటమా? ఏమిటని?" మౌనం. అరచేతుల రేఖలు చూస్తూండి పోయాడు సుందరం.

"ఏ ఉద్దేశం చెప్పు, సుందరం. ఇందులో ప్రెస్టేజ్ లేదు. ఇట్స్ యువర్ సెల్ఫ్."

"సూద్దాం. ఇందులో పోయిందేముంది?" మెల్లగా పలికాడు సుందరం.

రేణు కండ్లు కోపంతో పెద్దదయాయి. "గిరిజేమయినా నంతలో గొడ్డమకుంటున్నావా? నీకు నిజంగా ఇష్టం ఉంటేనే చెప్పు."

"ఊహుం. . . ఉత్తుత్తి ఇష్టమే." సుందరం వ్యంగ్యం.

"ఏరే! ఇంకేమమ్మా?" రాజశేఖరం తేరాడు. "రేపు ఉదయం వారింటికి వెళదాం. వెళ్లి చూసి వద్దాం. రాజారావుకి ఫోను చేస్తాను."

హౌ ఆర్ యు డాడీ. ఇంకా బీ. పి. నా?

"అంటే?" కూతురర్థం కాలేదు తండ్రికి.

"ఏం లేదు, డాడీ. పెండ్లి చూపుల ఏర్పాటులే జేస్తాగా? చూడు, మిస్టర్ సుందరం! రేపు మొదటి ఆటకు అప్‌కురా! నేను రాజారావుగారితో మాట్లాడి గిరిజ కనలు విషయం చెప్పకుండా తీసుకు వస్తాను.'

"హలో! ఈజిట్ ట్రబుల్ త్రీసెవెన్ నైన్?" ఆ రోజు సాయంత్రం ఏడు గంటలకు సత్యకు ఫోను చేశాడు సుందరం.

"ఎస్ సుందరం." ఫోనున గొంతు



సృష్టి రహస్యం

చిత్రశిల్పం—గిడుతూరి లక్ష్మీనారాయణ (బొంబాయి-6)

కోర్టు పట్టింది సత్యవతి.

"సత్యా! నీకో శుభవార్త. రేపు సాయంత్రం ఏడు గంటలకు 'లవ్'లో నా పెండ్లి చూపులు. అప్పోనంట్ నిషేధం."

"ఈజిట్! కంగ్రాచ్యులేషన్స్!" సత్య గొంతున నిండుదనం. "అందుకేనా శేఖరంగారు పిలిచింది? ఎవరు? రాజారావు గారి కూతురు గిరిజనా?"

"నీ కెలా తెలుసు?"

మందరం గొంతున ఆశ్చర్యం.

"ఓ! అదా!" ఫోనున నవ్వింది సత్య. "రెండు మూడు సార్లు శేఖరంగారు రాజారావుగారి అమ్మాయి విషయం చెప్పి నీ మీద అభిప్రాయ మడిగారు."

"గిరిజను చూశావా సత్యా! ఎలా ఉంటుంది?"

"ఆడదానిమీద మరో ఆడదాని అభిప్రాయం ఆడక్కు. ఎప్పుడూ నిజం చెప్పరు."

"సత్యవతికూడా అంతేనా?"

"సత్యవతి అడవి కాదని అను మానమా, డాక్టరయి వంత మ్రాతాన!"

"ఆల్‌రైట్. ఫోను వేలు తియ్యి."

"ఆయన లేరు."

"కోర్టునుండి ఇంకా రాలేదా? "

"లేదు, ఊరికి వెళ్లారు. ఆదివారే మందరం, వారుకూడా లేరు. రాత్రి కొస్తావా?"

"రాత్రికి వస్తావా అంటే బాగానే ఉంది. వారుకూడా లేరు— అంటే నీ ఉద్దేశ్యం."

"పి కార్థం!" కోపంతో ఫోను పెట్టేసింది సత్యవతి.

ఆ రోజు రాత్రి తన ఇంటికి వచ్చి 51311 కు డయల్ చేశాడు మందరం. రేణు అందుకుంది ఫోను.

"రేణూ! ప్రవెన్షైడ్ ఇట్స్ ఓ కే!"

"కంగ్రాచ్యులేషన్స్." రేణు నవ్వుతూ పలికింది. "గిరిజతో ఏం అసహ్యంగా ప్రవర్తించలేదు గదా సత్యతో వలె."

"అదిగో. . . అందుకే వాకు కోపం వచ్చేది. మధ్యలో సత్య ప్రసక్తి తెస్తా వెందుకు? నిజం. సత్యవతి అంటే నా కిష్టం. లవ్‌కూడాను. బట్ లవ్‌మాన్స్ వాట్‌రొమాన్స్. కంపెనీయన్ షిప్. యు హియర్" ఫోను పెట్టేసింది రేణు.

"నీకు వచ్చాడా?"

ఎంతో కోపాన్ని విపరీతంగా ప్రదర్శించే తమనుకున్న గిరిజకు రేణు ప్రశ్న మరి కొంత చీకాకును తెప్పించింది. తజియా నవ్వు దానికి మరి కొంత ఆజ్యం పోసినట్లయింది.

"ఏమిటీ మీ ఉద్దేశ్యం? నన్నలా ఒంటరిగా పరాయి మగవాడితో వదిలేసి . . . మీ మీద బలే చెడ్డ కోపం వచ్చేసింది."

"బాగుంది. అయితే మీ నాన్నగారు నీ కింకా అసలు విషయం చెప్పలేదన్న మాట."

"అంటే?" రేణు మాటలు అర్థం కాలేదు గిరిజకు.

అర్థమయింది. రాత్రి అతడి చేతలు గుర్తుకొచ్చినాయి. అతని ఉద్దేశ్యం అదన్నమాట.

"సాయంత్రం వస్తున్నాడు. నిన్న సమస్యలు ముచ్చులా ఉంటేపోయాయట. నీతో మాట్లాడాలిట." రేణు తిరిగి పలికింది.

"రాత్రి న న్నసహ్యించు కున్నారా?" మెల్లగా అడిగాడు మందరం, పిట్టగోడ నానుకుని ఉన్న గిరిజను కంటికి నిండుగా చూస్తూ.

పి. ఎమ్. స్ట్రీటులో 22 వ నెంబరు బిల్డింగు చివరి అంతస్తులో పిట్టగోడ నానుకుని వారిరువురు. పడమట ఆకాశం సూర్యుడు అస్తమించగా ఎర్రగా కమిలి మిగిలిన రంగును ధరించి మెరుస్తూంది.

కొన్ని సెకనుల కాలం మాట్లాడ లేదు గిరిజ. తమ ఎత్తులో ఎత్తుటి భవనాల మీద తిరుగుతున్న యౌవనం నడుపుతున్న మనుష్యుల్ని చూస్తూండి పోయింది. చేతిని గోడ అంచునే జాపి పొడవైన తెల్లని సన్నని వేళ్లను మృదువుగా తీశాడు సుందరం. సుసుప్తి నుండి ఉలిక్కిపడి అతడిని నిర్మలంగా చూసింది. తిరిగి అడిగాడు సుందరం తల ఊపింది గిరిజ అసహ్యించుకున్నాననే "సారీ!" అంగీకరించింది అతడి సారీని. తిరిగి మౌనం ఏం మాట్లాడాలో తోచక.

మీకు నచ్చే సినిమా హీరో ఎవరని అడగాలా? కథానాయకిని గూర్చి అడగాలా? ఒలింపిక్స్ విజయాలను గూర్చి అడగాలా? జాకెలిన్ కెనెడీని ప్రస్తుతం ఏం చేస్తూందని అడగాలా? మీ కిష్టమైన పొలిటికల్ పార్టీ? 'ఎగ్జిమా' అంటే ఏమిటి? సోరియాసిస్ ఎందుకు వస్తుంది? ఏబుడిగేటట్లు?

సుందరం చెప్పాడు.

తన పేరు సుందరం. డాక్టరు. వా అనేవారెవరూ లేరు. ఉన్న ఒక్కగా నొక్క మేనమామ కొద్ది మాసాల క్రితం గతించాడు. ఆస్తి లేదు. సాహిత్యం ఇష్టం. సర్జరీ ఇష్టం. సినిమాలు తరుచు చూడటం ఇష్టం.

నౌకరు కుర్చీలు, టేబులు తెచ్చి వేశాడు. 'టీ' సామగ్రి తెచ్చి పెట్టి కిందికి వెళ్లిపోయాడు.

"కూర్చోండి". అతను కూర్చున్నాడు. తనూ కూర్చుంది. అతడు టీ కలపబోతే వారించింది. "ప్లీజ్. మీ రుండండి. నే కలుపుతాను." సుందరం కృతజ్ఞత తెలిపి టీ పెట్ గిరిజ కేసి జరిపాడు.

ఇంటి దగ్గర తోచక చదివింది. నలుగురు అక్కలు ఉన్నారు. పెండ్లిం డయాయి. తండ్రి (కింద ఇంతకు ముందు మిమ్మల్ని పలకరించాడు.), రేణుకి ఇష్టం రజియా ఇష్టం. రమణ కథలు ఇష్టం. షేక్స్పియర్ ఒథెల్లో ఇష్టమైన డ్రామా. తను కొద్దిగా . . . సినిమాలే చూస్తుంది. రేణుకు, రజియాకు అతడంటే చాలా ఇష్టం. తను వారితో తప్ప సినిమా కెళ్లదు. తనకు ఇష్టం అంటూ లేదు.

"నే నంటే ఇష్టమా?" చటుక్కున అనింది గిరిజ. సుందరం కేసి ఆతురా మయంగా చూసింది అర్థం కానట్లు. ప్రశ్న అర్థమయింది. జవాబుకు వెదుక్కో సాగింది గిరిజ. టేబులు మీద పొడుగ్గా సాగిన ఆమె చేతిని తన చేతుల మధ్య పొదువుకుంటూ అడిగాడు మందరం. "నే నంటే ఇష్టమా?" ఏమని చెపు తుంది?

"ఏ మయింది?"

"అంటే?"

"ఎలా ఉంది గిరిజ? మారేజి ఫెటిల్ అయినట్లేనా?"

"నీకు తెలియదా? నిజంగా?"

"నీ మీదొట్టు. నిజంగా తెలియదు."

సుందరం మెడను వంచి తలను చేయి ఉంచి పలికింది సత్యవతి. ఆమెకు తన మీదకన్న సుందరం మీద గౌరవం ఎక్కువ. రాజ్యలక్ష్మి మెమోరియల్, హాస్పిటల్ ఫస్ట్‌ఫ్లోరులో సత్యవతి, సుందరం పక్క పక్కగా నడుస్తూ. ఉదయం పది గంటల సమయం. అప్పటి వరకు మసకను మిగిలిపోయిన సూర్యుడు అప్పుడే కొద్దిగా వెలుగుకు వచ్చాడు. వరండాలోని చెట్లు ఎండకు నీడలు వేసినాయి.

సుందరం అతిగింది చెప్పాడు.

సుందరం పెండ్లి అని విననాటి కొన్ని క్షణాలాగింది సత్యవతి. తరవాత మెల్లగా నవ్వింది.

"డాక్టర్!"

మలుపు తిరగబోతున్న సత్యవతి, సుందరం పిలుపు విని వెనక్కు తిరిగారు. పిలిచిన వ్యక్తి పరిచయంలేనిదిగా నవ్వాడు. అతను మధ్యతరగతి పొడుగు మనిషి. ఎరుపు, గుండ్రటి ముఖం, ఫాలభాగం విశాలంగా, విషాదం తడిసిన కన్నులు. కొద్దిగా లోపలికి పోయిన పలచటి పెదవులు. బ్లాక్ పాంటు. పైన వైట్ షర్టు. ముంజేతుల వరకు ముడుచుకున్నాడు.

"ఎస్. వాట్ డూయు వాంట్ ఫర్?" అతడికి దగ్గరగా నడుస్తూ తటుగా అడిగాడు సుందరం. సత్యవతి వింతగా చూసింది ఆ వ్యక్తిని.

అతడు మెల్లగా పెదవులు విరిసి విరియకుండా నవ్వాడు. పలుచని పెదవుల వెనక ఏదో పోగొట్టుకున్న క్షీణత. జీవం లేదు. ఉత్సాహం లేదు. పాంటు జేబునుండి చిన్న పెట్టె తీశాడు. ఆ పెట్టెను సుందరం ఎదురుగా తీశాడు. సత్య కుతూహలంగా ముందుకు వంగింది. పూర్తిగా విరిసీ విరియని గులాబి. పెట్టె లోపల అంతా నీటితో తడిసి ఉంది. అందులో వన్నని ముల్లుతో మిగిలిన గులాబీ. అర్థంకాని చూపును చూశాడు సుందరం.

"తీసుకోండి డాక్టర్. ఇది మీ కోసమే!" సుందరం మాటాడలేదు. గులాబీని చేతుల్లోకి తీసుకున్నాడు.

"థాంక్యూ డాక్టర్." పెట్టె మూసి వరండా అంచునే చకచకా నడిచి మెట్లు మీద కాలుంచి దిగబోతున్న ఆ యువకుడు ఆగిపోయాడు. దుఃఖాన్ని వెనక్కి తిప్పి సుందరం కేసి చూశాడు.

"చూడండి." అతడికి దగ్గరగా వస్తూ పలికాడు సుందరం. "ఇదేమిటి?"

"గులాబీ డాక్టర్. మీకు బహుమతి."

"వాకా? ఎందుకు?" రెండవ మెట్లు మీదుంచిన కాలును తీసి వెనక్కు తిరిగి, సుందరానికి దగ్గరగా వచ్చి ఎదుటగా నిలుచుని అభిమానంగా నవ్వాడు. అందులో గౌరవం ఉంది. అనురాగం ఆప్యాయత మేళవించిన జీవం గల నవ్వది.

"మీరు డాక్టర్. లోగుణకు పెద్దిరి లాంటివారు."

"నేనేకాదు. చాలామంది డాక్టర్లు." అతడి మాటలకు అడ్డొచ్చి పలికాడు సుందరం.

"అఫ్‌కోర్స్ డాక్టర్. షేర్ ఆర్ సో మెనీ వాకో చెల్లెలుండేది. అది ఈ

పత్రికలు

సామాన్య ప్రజలకు వార్తాపత్రికలు మంచి ఉపాధ్యాయులవంటివి. అవి లెక్కపెట్ట లేనంత సంపద కన్నా మిన్నగా మేలు చేస్తాయి.

—బీచర్

హాస్పిటల్లోనే కేన్సర్‌తో మరణించింది. ఆమెకు మీరే డాక్టర్‌గా ట్రీట్‌మెంట్ చేస్తారు." "ఓ..." అర్థమయింది సుందరానికి కాని ఎవరో గుర్తుకు రాలేదు. చాలా మంది కేన్సరుతో బాధపడ్డవాళ్లు. కొందరు బాగుపడ్డారు. మరికొందరు దీర్ఘరోగంతో మరణించారు.

"మరి ఆ వేరానికా ఈ బహుమతి."

"హా...హా... డాక్టర్." ఆతడి కండ్లలో బాధ ఉంది. "నా వెళ్లిలుకు మీ రంటే చాలా ఇష్టం. ఆ ఇష్టాన్ని ఆ వ్యాధిలో వెల్లడిలేకపోయింది. వ్యాధి వయసయిన తరవాత అనుకుంది. వ్వ!" నాలుకతో పెదవులు తడుపుకున్నాడు. "వెళ్లిపోయింది. గుళాబీలంటే దానికి ప్రాణం డాక్టర్."

పూర్తిగా అర్థమైంది సుందరానికి. "మీ వెళ్లిలి పేరు?"

"రాలిపోయిన వాళ్ల పేర్లతో విచిత్ర మేమిటి డాక్టర్! వస్తాను." రెండు చేతులు కలిపి నమస్కరించాడు. ఆతడి చేతుల్ని మృదువుగా నొక్కి "సారీ" అన్నాడు సుందరం.

ఆతడి పేరు భాస్కరంట."

సత్యవతి అంతా విని ఏం మాట్లాడ లేదు. గులాబీని సత్యవతి కిచ్చాడు.

"ఇదేమిటి?"

"మరి నా ఇష్టం నువ్వేగా పెళ్లయే వరకు." సుందరం నవ్వాడు.

"అయితే నీకు తొందరగా పెళ్లయితే వద్దన్నకంతురాల్ని సుందరం."

శుభకార్యానికి అన్ని ఏర్పాట్లు మొదలెట్టారు. పెండ్లికొడుకు తరపున రాజకీయరంగానికే పెద్దగా వ్యవహరించిన విశ్వయించుకున్నాము. ఆరవ తేది రాత్రి 10 గంటలకు వివాహం.

అయితే తేది ఉదయం సత్యవతికి తోటి డాక్టర్లకు, నర్సులకు తప్పక మారేటికి రమ్మనమని చెప్పి వడివడిగా మెట్లు దిగి కిందకు నడుస్తున్న సుందరం ఎదురుగా భాస్కరం రావటం చూసి ఆగిపోయాడు.

"గుడ్‌మార్నింగ్ భాస్కర్!" భాస్కరం దగ్గర పువ్వు తీసుకుంటూ మెల్లగా నవ్వాడు. ఈ మధ్య భాస్కరానికి అలవాటయింది ప్రతి రోజూ పూవు తీసుకురావటం.

"మిస్టర్ భాస్కరం రేపు రాత్రి 10 గంటలకు నా వివాహం." ఇన్విటేషన్ కార్డు తీసి భాస్కరానికి ఇచ్చాడు సుందరం. "అడ్రెసు తెలియక పోస్టు వేయలేదు. తప్పక రావాలి."

"మీ వివాహమా డాక్టర్? కంగ్రాచ్యులేషన్స్. తప్పక వస్తాను. ఏత్ ఫ్లోర్."

"జస్ట్ ఏ మినిట్." హాస్పిటల్ మొదటి ఫ్లోర్‌లోకి పరుగెత్తాడు సుందరం.

"ఏ సీజ్ లాస్ట్ సత్య."

"అందుకే నువ్వే ఉంచు తలల్లో." రోగికి పెనిసిలిన్ చేస్తూ ఉంటే సత్య తల్లో ఉంచి బయటకు పరుగెత్తాడు సుందరం.

రోగి వింతగా చూశాడు.

"ఎప్పుడేం చేయాలనుందో తెలుసా?" సుందరాన్ని పెండ్లికొడుకును చేస్తూ వలికింది రేణు.

"ఉహు" తెలియదని తల అడ్డంగా ఊపాడు సుందరం.

"ముద్దెట్టుకోవాలనిపిస్తుంది." నవ్వుతూంది రేణు.

"ఎక్కడ?"

"ఎక్కడయినా మాత్రం ఏం? గిరిజ ఒప్పుకోలేదు. నువ్వెప్పుడామెకు ధారా దత్తంగా?"

"ఉహూ."

"ఎరి?"

"గిరిజకు నా సగభాగం మీదనే హక్కు. మిగతా సగం నా సొంతం. నే నేమైనా చేసుకోవచ్చు."

"కాదులే. మిగతా సగం సత్యది. అవునా?" రేణు నవ్వింది.

"రేణూ!" బుగ్గన చుక్క పెట్టబోతున్న రేణు వాపి కండ్లలోకి చూశాడు. "మాటి మాటికి నువ్వలా అంటూ ఉంటే సత్య ఏంటే బాధపడుతుంది— తెలుసా?!"

"నువ్వనగా బాధ లేనిది నే నంటే విచారమేమిటి?" రేణు ఉత్కోషంగానే పలికింది.

"అది స్కూలురోజుల నుండి దగ్గరయిన పరిచయం. సత్య నేను కొలీగ్సు. స్నేహితులము. అంతకు మినహా మా మధ్య మరింకేం లేదని నీకు తెలియదా?" రేణు వినిపించుకో లేదు. బుగ్గన చుక్క పెట్టింది.

వివాహానంతరం పది రోజుల తదుపరి ఆ రోజే హాస్పిటలుకు కొత్తగా పెండ్లి అయిన తదుపరి నూతనంగా తన గదిలోకి వచ్చిన సుందరానికి పది గులాబీలు వాడిపోయి దర్శన మిచ్చాయి. భాస్కరం గుర్తుకు వచ్చాడు. అంటే ప్రతి రోజు భాస్కరం ఇక్కడకు వస్తున్నాడన్నమాట! తన గది 'కీ' సత్య దగ్గర ఒకటి ఉంది. సత్యే ఇక్కడ పెట్టిందేమో?

హాస్పిటలు అంతా కొత్తగా కనిపించింది పది రోజులకే. పెండ్లయిన తనలో ఉందో ఈ కొత్తదనం, గడిచిన పది రోజుల్లో ఉందో మొత్తానికి హాస్పిటలు కొత్తగా, వింతగా ఉంది. ఛార్టు చూసి బి. పి. రోగికి ఇంజక్షన్ విచ్చి వెనక్కు తిరిగిన సుందరానికి ఎదురు భాస్కరం కనుపించాడు.

"హలో! హౌడు యు డూ?"' పలకరింపుగా నవ్వుతూ అడిగాడు, సుందరం. భాస్కరం బాగా నలిగి ఉన్నాడు. కండ్లు లోతుకిపోయి, ముఖం పీక్కుపోయి, షేవ్ చెయ్యని గడ్డం జబ్బున పడ్డట్టుంది ఆతడి అవతారం.

"ఏమిటీ అవతారం మిస్టర్ భాస్కర్?" ఆశ్చర్యంగా చూశాడు సుందరం.

"ఏం లేదు డాక్టర్, కొద్దిగా బడలిక" పూవు తీసుకుంటూ భాస్కరం చేయి పట్టుకుని పల్స్ చూశాడు. ఇట్స్ నార్మల్. కండ్లు, బాడీ టెస్ట్ చేశాడు. వథింగ్ రాంగ్.

"చూడు భాస్కర్, ఇలా రోజూ ఇంత దూరం పూవు తీసుకు రాకపోతే ఏం? మానేయకూడదా?"

"చనిపోయిన మనుషుల తాలూకు అనుభూతులెట్లుంటాయ్ డాక్టర్? అంతవరకే. ఆ తరవాత తను గుర్తుండదు. తనతో మీరూ గుర్తుండరు. ఎజి ఆఫ్ పెయిన్ ఈజ్ నాట్ ఇయర్ ఆఫ్ పెయిన్. కొన్ని రోజులు. అంతే. మీ కభ్యంతరమా?"

"నో నో. టేకిట్ ఈజీ. ఇందులో అభ్యంతరమేముంది? సిక్స్ కావచ్చింది. ఈ సాయంత్రం— సారీ, ఇప్పుడే మీరు నాతో మా ఇంటి కొస్తున్నారు."

"ఏయ్! గిరిజా! షయా?" లోపలికి కేకేశాడు సుందరం. రజియా తరుచు గిరిజను 'షయా' అనే పిలుస్తూండేది.

"ప్లీజ్! ఏమిటా కేకలు?" లోపలి నుండి హాలులోకి వస్తూ కొత్త వ్యక్తిని చూసి చీర నిండుగా లాక్కుంది గిరిజ.

"మీట్ మై వైఫ్, గిరిజ. అండ్ ఇట్స్ యువర్స్." నీలాల్లాంటి కేశాల మధ్య ఎఱ్ఱగా మెరుస్తున్న గులాబీలను చూపించాడు. గతించిన పదిరోజుల తాలూకూ వాడిపోయిన పూవులని.

కంటికి నిండుగా చూశాడు భాస్కరం ఆతడి కండ్ల పొరల వెనక నీటిచెమ్మ కదలాడింది.

"హి ఈజ్ మిస్టర్ భాస్కరం! నీకు తరుచు చెపుతుంటానే. . . హి ఈజ్ ది సేవ్."

గిరిజ నమస్కరించింది. రెండు చేతుల్ని కలిపి ముఖాన్ని సగభాగం చేస్తూనే పెదిమలు విడదీసి నవ్వుతూ నమస్కరించింది. తనూ నమస్కరించాడు భాస్కరం. భోజనం తరవాత ఆ రోజు రాత్రి తన ఇంటికి వెళ్లిపోయాడు భాస్కరం. ఓ రోజు భాస్కరం ఉంటున్న గది కెళ్లాడు సుందరం. చాలా పరిశుభ్రంగా అధునాతనంగా ఉంది. అక్కడక్కడ, తెలుగు, ఇంగ్లీషు సాహిత్యాల మీద పుస్తకాలు. ఓ పుస్తకం తిప్పి చూశాడు. ఆరుగురు కథకులు— ఒక నాయిక. "బుచ్చిబాబంటే మీ కిష్టమా?" తల ఊపాడు భాస్కరం.

"ఇందులో కనకం మీకు మీ అభిప్రాయం?" భాస్కరం వెంటనే బదులివ్వలేదు. సుందరం గదిలో అరలో ఉన్న ఓ ఫోటోను చూస్తూ ఆగిపోయాడు. "ఈ ఫోటో మీ సిస్టర్ దనుకుంటాను" రెండు నిమిషాలు మౌనాన్ని మింగి తరవాత తల ఊపాడు భాస్కరం.

ఆ ఫోటోను అంతకు ముందు ఎక్కడో చూశాడు. ఎక్కడ? ఎస్. హాస్పిటల్‌లోనే అయి ఉంటుంది . ఛార్మింగ్— తనలో తనుకున్నాడు, సుందరం.

"ఇంత సౌందర్యం నీ కెక్కడిది?"

ఆ రోజు హాస్పిటలు నుండి ఇంటికి వచ్చి గిరిజను చూస్తూ అడిగాడు, సుందరం. గిరిజ మాట్లాడ లేదు, అసలేం మాట్లాడుతుంది? సౌందర్యం తనొక్కడ నుండి తెచ్చుకుంది? అసలాడది సౌందర్యం ఎక్కడనుండి తెచ్చుకుంటుంది?

"నిన్ను. . . నిన్ను. . ." గిరిజను చేతుల్లోకి లాక్కుని ముఖంతో బిగించాడు.

"మీ పెదిమలేమిటి తియ్యగా ఉన్నాయి?" పెదిమలు తుడుచుకుంటూ అడిగింది గిరిజ.

"ఓ అదా? సత్య. . ."

". . . ముద్దెట్టుకుందా?" మధ్యలో అందుకుంది గిరిజ.

"సత్య ముద్దు తియ్యగా ఉంటుందేమో నాకు తెలియదు. నే నెప్పుడూ ముద్దెట్టుకో లేదు. నీ వన్నలు రేణు చెడగొడుతూంది. రేణు వసలిక ఇంటికి రానీయకు."

గొప్పవాళ్లు

గొప్పవాళ్లలో రెండు రకాలు: మంచితనంతో, మానవత్వంతో గొప్పవారైనవారు; కేవలం డబ్బువల్ల గొప్పవారైనవారు, మనిషి డబ్బును సంపాదిస్తే, డబ్బు మనిషిని మార్చివేస్తుంది.

—ములాక్

"అది కాదు, సుందరం." ఆతణ్ణి దగ్గరగా లాక్కుంది గిరిజ. "నా దయిన మగవాడిని మరొకరు వంచుకుంటే భరించలేను. అసహ్యంకూడా." ఆమె కండ్లలో బాధ.

గిరిజ అర్థమయింది. కుడిచేతిని గిరిజ భుజం చుట్టూ తిప్పి, మెడను మృదువుగా వెనక్కు వంచి తనకు దగ్గరగా తీసుకున్నాడు సుందరం. "నే నెప్పుడూ నీ వాడినే, గిరిజా! సత్య కర్తవ్యతయిందట. నోట్లో పంచదార పోస్తేనూ."

గిరిజ కర్థమయింది. తను అర్థం కావటానికి ఆతడికి మరి కొంచెం దగ్గరగా జరిగింది. "ఏ న్నెందుకు, సుందరం, రేణు— మహాదేవన్ అంటుంది?"

"నన్నా?" ఆలోచించి తరవాత నవ్వేశాడు. "ఎమ్. బి. లో ఉన్నప్పుడు కొన్నాళ్లు హార్మోనియం ప్రాక్టీసు చేశాను. అదీ రేణు గేలి చేయటం."

"ఏమంటుంది గిరిజ?" ఆ రోజు సాయంత్రం రెండు గంటలకు హోటలు ఒపేరాకు కాఫీకి వెళుతున్నప్పుడు అడిగింది సత్య, సుందరాన్ని.

ఆకాశం మేఘావృత మవుతూంది. గాలి చల్లగా ఉంది. వర్షానికి ముందు వాతావరణం ప్రస్ఫుటంగా కనిపిస్తూంది.

"ఏమంటుంది? అల్లుడు గావా అంటుంది."

"మరి నీ కక్కర్లేదా అల్లుడు?"

"ఉహుఁ. . . నాకు అల్లు డెందుకు? కోడలు కావాలి. నీ లాంటి కోడలు."

"ఏం? అడ్వాన్సుగా అల్లుడి నెక్కడయినా కని అట్టే పెట్టావా?"

"ఉహుఁ. ఛ. . . ఛ. . . వెధవగాలి." ముఖానికి చేతు లడ్డం పెట్టుకుంటూ పలికాడు సుందరం.

గాలి తీవ్రంగా రోడ్డు మీది చెత్త చెదారాన్ని లేపుకుని మనుషుల ముఖాన్ని తాకుతూంది. ఎడమచేత్తో సుందరం చేతిని పట్టుకుని, కుడి చేతిని ముఖానికి అడ్డుగా లాక్కుంది సత్యవతి.

సత్యవతి చేతిని పట్టుకుని రోడ్డును క్రాస్ చేయబోయాడు సుందరం. గాలి విసురుకు గాలితో కలిసి ఓ కాగితం ముక్క సుందరం ముఖా న్నలముకుంది. కండ్లను తికిలించి కాగితాన్ని పారేయబోయి మధ్యలో మానేసి జేబులో పెట్టుకున్నాడు.

"ఆగావేం? ఇలా గాలిలో పరదాగా ఉందా?" సత్యవతి లాగిన విసురుకు సత్యవతితో కలిసి తూలి పడబోయి నిలదొక్కుకుని ఒపేరాకు నడిచాడు. మానేజరు పరిచయంగా నవ్వాడు. విష్ చేయాలనిపించి లేదు సుందరానికి. సత్య పెదిమల మధ్య నవ్వింది.

'సెప్టెంబరు 14. ఆవును. గిరిజను నేను ప్రేమించాను. చాలా తీవ్రంగా యోచించాను— ఇది తప్పా? అని. గిరిజ అందమైంది. వికసించని యౌవనం తాలూకు చిహ్నాలు, ఒంటినిండుగా. యవ్వనంలో ఉన్నవాడివి. కంటిముందు ప్రతి క్షణం కదలాడుతూంటే ప్రేమించకుండా, మనసును పోగొట్టుకోకుండా పిచ్చివాడిని కాకుండా ఎలా ఉండేది?'

గదిలో నన్నగా తిరుగుతున్న ఫాను ఆగిపోయింది, కరెంటు పోయి. నిండుగా, గుండ్రంగా, స్ఫుటంగా వ్రాసిన అక్షరాల మధ్య, గ్రీను ఇంకుతో ఉన్న అక్షరాల మధ్య సుందరం చూపులు వడిగా వేగంగా పరుగిడినాయి.

'షమ— గిరిజ నలా పిలిచేది రజియా అనే ఆమె స్నేహితురాలు.'

రక్తం వేగం ఎక్కువైంది. అంటే తన. . . తన గిరిజన్నమాట. కండ్లు వేడెక్కి నీళ్లు తిరిగినాయి. మెడ క్రింది వరం శ్వాసనాళం పక్కను ఉబ్బసాగింది.

'ఎలా మరిచిపోతాను ఆమెను చూసిన తొలి క్షణం? తెల్లవారేసరికి సంతకాలు చేసి పంపవలసిన కాగితాలను చూస్తూ ఉంటే, మేడ ఉపరితలాన కూర్చుని, అప్రయత్నంగా చూపు పక్క మేడమీద పైభాగాన చేతితో పుస్తకం, నోట్లో లాకెట్, ఫాలభాగాన జారిన కురులతో తిరుగాడుతూ చదువుతున్న ఓ ముగ్ధ, ఓ కుందనపు బొమ్మ, జీవాన్ని నింపుకుని తిరుగుతుంటే ఆ కన్య గిరిజ అని, ఆ నాయిక షమ అని ఎన్ని రోజులు పట్టింది తెలుసుకోవటానికి? గుండెల మధ్య ఇంత సౌందర్యాన్ని దాచుకుని భరించలేను. దీన్ని బహిర్గతం చేయాలి. ఎవరికి? గిరిజకు చెప్పాలి. ధైర్యం చేసి తెగించి లెటరు వ్రాశాను. జవాబు వ...

ఆగిపోయిం దా కాగితం అంతటితో. జవాబు వ. . .? ఏమిటీ దీని అర్థం? కాగితాన్ని మొక్కు తిప్పాడు సుందరం. వణుకుతున్న చేతుల మధ్య కాగితం కరకరలాడుతూంది.

'సెప్టెంబరు 13. నిన్న తెల్లవారు జామున గిరిజతో మాట్లాడుతున్నట్లు కల. తెల్లవారుజాము కలలు నిజమవుతాయట. కండ్లు చెమ్మగిల్లుతున్నాయి. కలే భరించలేని స్థితిలో ఉన్నానా?'

'గిరిజ. . .' కండ్లు మూసుకున్నాడు సుందరం. తల మరి పోతూంది. తను భరించలే డీ గందరగోళాన్ని.

కాగితాన్ని మడిచి టేబులో పెట్టుకున్నాడు. లేచి గదిముండి బయటకు వెళ్లే ఉత్సాహం కనిపించ లేదు. కుర్చీలోనే కండ్లు మూసుకున్నాడు. సుందరానికి తెలియదు త వెప్పుడు నిద్ర పోయింది.

ఉలికిపడి కండ్లు తెరిచాడు. కొద్ది క్షణాలు ప్రకృతి అర్థం కాలేదు. "ఏమిటీ నిద్ర! వైట్ డ్యూటీ అంత ఎక్కువైందా?" ఎదురుగా సత్య. తిరిగి గిరిజను గుర్తు చేస్తూంది. వీరసంగా నవ్వాడు.

* * *

"చాలా ఆలస్యమయింది కదూ ఈ రోజు?" వాకిటే పలకరించింది గిరిజ. ద్వారాన్నానుకుని కదలకుండా భార్యను చాలా క్షణాలలాగే చూస్తూ గడిపేశాడు సుందరం.

"లోపలికి రారా? పళ్లాగూనూ?" పెదిమలు విడదీస్తూంది. పళ్ల తెలుపు దనం.

నవ్వుతున్న పెదిమల మొక, తనను ప్రతి క్షణం దగ్గరకు లాక్కునే గుండెల మొక మరో వ్యక్తి, తను కాక మరో ప్రాణి ఉన్నాడని ఆలోచిస్తే. . . కండ్లు మూసుకుని ముఖం రుద్దుకున్నాడు సుందరం.

కోటు విప్పి హాంగర్‌కు తగిలించాడు. లేసులు విప్పి బూట్లను మూలకు తోశాడు. మేజోళ్లు తీసి షర్టు విప్పేశాడు. "మీ రీ రోజు కొత్తగా ఉన్నారు."

భార్య కేసి ఓ మారు చూసి నవ్వాడు సుందరం. "నిజమే! నాకు ఈ రోజు నువ్వు కొత్తగా ఉన్నావు."

పాంటు విప్పుతూ జేబులో ఉన్న కాగితం—డైరీలోని పేజీని—గిరిజ చేతికి ఇచ్చి బాత్‌రూమ్ కేసి నడిచాడు. సుందరం తిరిగి వచ్చేసరికి టేబులు సర్దుతూ కనిపించింది గిరిజ. మౌనంగా టేబులు దగ్గర కూర్చున్నాడు.

"ఆ కాగితం చదివావా?" భార్య

ఇమిడిపోవాలని నా యత్నం

నీ స్వరూపాన్ని చిత్రించుకోవాలనే
నా యత్నం
నా భావనాశక్తి సర్వస్వమూ వినియోగించి
విన్ను — చిత్రించుకోవాలనీ
అహర్నిశలూ ఆరాధించాలనే
నా యత్నం —
అనుక్షణం —
అధిగమించిపోతూన్న నీ సౌందర్యాన్ని
అందుకోలేదు నా భావం —
సౌందర్యాన్ని దాటిపోతూన్న సుగుణాన్ని
పొందుకోలేదు నా భావం —
లలితమైన నీ హృదయంతో
మలినమైన నా హృదయాన్ని మలచుకోలేక —
పరుషమైన నీ పలుకులో
పరుషమైన నా వాక్కు — కలుపుకోలేక
లోకానికి చేసే నీ చేతల్లో
వాక్కోసం చేసుకునే చేతల్ని — చేర్చుకోలేక
నాలో నేను పరితపించాను.
కాలానికోసం నిరీక్ష చేశాను —
బాహ్యమైన నీ ముఖ వర్చస్సులో
పండిన నీ దరహాసంలో
విన్ను సందర్శించాను
పరమార్థం గ్రహించుకోలేకపోయాను.
అంతరంగంలోని అణువణువూ
అనుభవించాలని నా యత్నం,
అమరమైన నీ తేజస్సులో
ఇమిడిపోవాలని నా యత్నం —

— బెళ్ళారి శ్రీనివాసమూర్తి

ముఖం తిరు అర్థం కాలేదు సుందరానికి.

"ఉహూ. . . ఎక్కడో పడేశాను." ప్లేటులో టిఫిను పెడుతూ బదులిచ్చింది.

ఒక్క క్షణం సుందరం కండ్లు పెద్ద వైనాయి. తిరిగి విగ్రహించుకున్నాడు. "నే నిచ్చింది ఎక్కడో పడేయుమని కాదు. చదవమని."

అతడి కంఠంలో తీవ్రత విని ఉలికి పడి తరవాత నవ్వింది. "మీరు తింటూండండి. నే చదువుతాను."

కాఫీని కప్పులో పోసుకుంటూ, చదవటం అయిపోయి సోఫా అంచుకు తల ఆన్చి పైన తిరుగుతున్న ఫానును చూస్తున్న గిరిజ నడిగాడు సుందరం: "ఎవ రతను?"

తల తిప్పి భర్త కేసి చూసింది గిరిజ. "వా కర్థం కావటం లేదు, సుందరం!"

కాఫీ పూర్తిచేసి భార్యకు ఎదురుగా వచ్చి నిలుచున్నాడు సుందరం. "అత డెందుకు డైరీ రాసుకున్నాడో అర్థం కాలేదా? వా చేతి కెలా వచ్చిందో అర్థం కాలేదా?"

"ఏమి టా మాటలు, సుందరం?"

"ఆల్‌రైట్!" భుజా లెగురవేశాడు సుందరం. "నీ ఇన్నోసెన్సునే నువు కాపాడుకో. నే చెపుతాను, గిరిజా!" భార్య కేసి వేలెత్తి చూపిస్తూ తీవ్రంగా పలికాడు. "ఈ చైతన్యమే లేని జీవ పదార్థంలోకి నేను రాకమునుపు, వా కన్నా ముందు మరో వ్యక్తి తను పడిపోయిన కథను—ఎ రొమాంటిక్ వన్‌ను—గుండెలో రాసుకుంటే తన ఒక్కడికే పరిమితమని కాగితాల మీదా, డైరీ మీద రాసుకున్న వైనం పశేషంగా మిగిలిన ఆ కాగితం." కండ్లు పెద్దవి చేసి సుందరాన్ని, సుందరం మాటల్ని ఆయోమయంగా చూసింది, విన్నది గిరిజ.

"ఎవ రతను?" పాదాగా ఉంది సుందరం గొంతు.

"అంటే... నన్ను. . . నన్నుమాని మ్నవ్నానా, సుందరం?" జలుబుగా ఉంది గిరిజ గొంతు.

కండ్లు మూసి తల ఊపాడు సుందరం. "ఆఁ... అనుమానిస్తున్నాను. హూ ఈజ్ దట్ వన్." సోఫానుండి లేచి వణుకుతున్న పాదాలతో భర్తకు దగ్గరగా వచ్చింది భార్య. సుందరం భుజంమీద చెయ్యేసి తను దగ్గరగా జరిగింది గిరిజ. "నిజంగా చెపుతున్నాను, సుందరం. నువ్వు కాక మరెవరూ నా జీవితంలో లేరు. నాకు తెలియదు."

"అబద్ధం!" గట్టిగా అరిచాడు సుందరం. గిరిజ చేతుల్ని విసిరికొట్టాడు. "మీ ఇరువురు పక్క పక్క మేడల మీదుంటుండేవారు. చిరునవ్వులు, ఉత్తరాలు విసురుకుంటుండే వారు, రాత్రిపూట వెన్నెలలో ఇద్దరూ. . ."

చెవులు గట్టిగా మూసుకుంది గిరిజ.

"నిజమే, గిరిజా! చీకటి తాలూకు తప్పులు పగటి వెలుతురుల మధ్య వినటానికి, చూడటానికి బాధగానే ఉంటాయి."

చేతులు చెవులనుండి తీసేసి సోఫా మీద కూలబడ్డది గిరిజ.

"చిన్నవాటినుండి నే నొకరి ఎంగిలి తిని పెరిగిన వాడిని కాదు. ఈ రోజ ... ఈ రోజ నే తాకిన ప్రతి చోటు మరో వ్యక్తి తాకాడని తెలిస్తే. . . తెలిసి భరించాలంటే. . ."

సోఫాలో చేతులతో ముఖం కప్పుకున్నాడు సుందరం.

చాలా క్షణాలు నిశ్శబ్దం.

తను లేచి సుందరానికి దగ్గరగా వెళ్లింది గిరిజ. ముఖాన్ని కప్పుకున్న అతడి చేతుల్ని తీసేసింది.

"బయటకు వెళదాం, పదండి." తను ముఖం తుడుచుకుని, అతడి ముఖాన్ని తుడిచింది. లోపల లైట్లన్ని తీసేసి తాళాలు తీసుకుని హాల్లోకి వచ్చింది. "రండి." సుందరం చేయి పట్టుకుని వాకిటి కేసి నడిచింది.

వాకిట గిరిజ నాపాడు సుందరం. "ఎవ రతను?" ఉలికిపడి తల ఎత్తి చూసింది. దెబ్బ తిన్నపక్షి చూపు లవి.

"నాకు తెలియదు, సుందరం!"

"ఉహూ. నీకు తెలుసు. చెపుతావు?"

"తెలియదు. నిజంగా తెలియదు."

కండ్లు చిన్నవై చేతులు బిగుసుకున్నాయి. "తెలియదా?" గిరిజ చెంప ఛెళ్లున పేలింది.

గిరిజ బొమ్మలా నిలుచుండిపోయింది.

కొన్ని సెకనుల తరవాత తెలిసింది సుందరానికి, తనేం చేశాడో. కుడి అర చేతిని చూసుకుని బుగ్గల్ని నొక్కుకుని బయటకు పరుగెత్తాడు.

లైట్లు వీథుల వెలిగించినాయి. వాయుగుండం కవపరిచిన మార్పు ఇంకా పట్టణం నలుమూలలా అలుముకునే ఉంది. అప్పుడొకటి అప్పుడొకటి తుప్పర్లు రాలుతున్నాయి. వీథులు జనశూన్యమై పలుచగా ఉన్నాయి.

గడియారం పది గంటలు కొట్టింది. లోపలికి వచ్చాడు సుందరం. హాలులో జీరో వాల్టు బల్బు వెలుగుతూంది. సోఫాలో కూర్చుని ఉంది గిరిజ. ట్యూబు లైట్ వేశాడు సుందరం. సుందరం కోటు అందుకుంది గిరిజ. బూట్లు మూలకు గిరవాటేశాడు. టేబులు మీద అన్నాన్ని సర్దసాగింది గిరిజ.

"నే అన్నం తిన్నాను."

భర్త కేసి ఓ మారు చూసింది గిరిజ. ప్రెస్ చేయలేదు. టేబుల్ తిరిగి క్లీన్ చేసింది.

"నువ్వు అన్నం తిన్నావా?"

మౌనంగా తల ఊపింది. తను లేకుండా గిరిజ భోజనం చేయదు, తను దగ్గరయిన నాటినుండి. త వెలా నమ్ముతాడు? గిరిజ అర్థమైంది. "నాకు ఆకలిగా ఉంది, గిరిజా!" టేబులు తిరిగి సర్దింది గిరిజ ఓపికగా.

"మరి నీకు. . .?"

"నే తిన్నాను. . ."

"అబద్ధం!" కుర్చీనుండి లేచి భార్యకు దగ్గరగా వచ్చి ముఖాన్ని పైకెత్తాడు సుందరం. చెంపను మృదువుగా తాకాడు. "నేనురాక్షసుడిలా ప్రవర్తించానుగదూ?" గిరిజ మాట్లాడలేదు. "నన్ను క్షమించు." గిరిజ ముఖం పక్కకు తిప్పుకుంది. ఎంత తేలికగా అడుగుతాడు మగవాడు క్షమను! గిరిజ పాదాలు తాకబోయాడు సుందరం క్షమించమని. "ఛ. . . ఛ. . ." అంది గిరిజ, పాదాలను వెనక్కు తీసుకుని. అంతటితో ఊరుకోలేదు. అతణ్ణి కావలించుకుంది.

కాంతివంతంగా లైటు వెలుతురున తన మీద తల ఆన్చి పరున్న గిరిజ మోము నెత్తి, "అత నెవరు, గిరిజా?" అని మృదువుగా అడిగాడు.

ఉలికిపడి భయంగా, దీనంగా అతడి కేసి చూసింది. "నాకు నిజంగా తెలియదు, సుందరం! వద్దు. ఇప్పు డా ప్రశ్నలు వద్దు." అతడి చుట్టూ చేతులు పెనవేస్తూ అడిగింది.

"ఎందుకని, గిరిజా?" ఆమె వెంట్రుకల్ని వేళ్తో సవరించ సాగాడు.

"నేను నాకు తెలియదంటాను. మీరు తెలునని కొడతారు. కొట్టి, బాధపడి బయటికి పరుగెడతారు. నేను ఒంటరిగా ఉండలేను, సుందరం!"

"ఛ. . . అదేం జరగదు. హూ ఈజ్ షీ?"

గిరిజ మాట్లాడలేదు. ఇంకేం మాట్లాడుతుంది అసలు? తనను నమ్మని మనిషితో నమ్మమని ఎంతలా మొరపెట్టుకున్నా ఏం ప్రయోజనం?

గిరిజ చేతివేళ్లను తన చేతుల మధ్యకు లాక్కుని మృదువుగా నిమురుతూ తిరిగి అడిగాడు: "హూ ఈజ్ దట్ ఫెలో?"

గిరిజ మాట్లాడలేదు.

"అమ్మో! నెప్పి!" చేతి వేళ్లను పటుక్కున వెనక్కు వంచటంతో గిలగిలా కొట్టుకుంది గిరిజ.

"నీకు తెలుసు, గిరిజా! నువ్వు చెపుతావు కూడాను." ఆమె మెడ చుట్టూ చేయి వేసి నిమురుతూ అడిగాడు సుందరం.

"నన్ను. . . నన్ను చంపుతావా, సుందరం?" గిరిజ గొంతున బేలతన ముంది.

సుందరానికి ఒళ్లు జలదరించింది. గిరిజను కావలించుకుని దుప్పటిని పైకి లాక్కున్నాడు.

"నన్ను క్షమించు, గిరిజా! క్షమించు."

లైటు వెలుగుతూండి పోయింది గదిలో.

• • •

బాయిలర్‌లో నీరు మరుగుతూంది పెగలు కక్కుతూ. స్టౌ మీద డికాక్షన్. మోకాలిమీద గడ్డాన్ని ఆన్చి చేతులు చుట్టూ బిగించి వెచ్చనవుతున్న నీళ్లను చూస్తూ కూర్చుంది. మనసంతా శూన్యంగా ఉంది. అలా అని నిర్మలంగా లేదు.

"గిరిజా! నీళ్లు కాగాయా?" పక్కనుండి సుందరం అడిగాడు.

"ఆఁ. . ." సమాధాన మిచ్చింది.

నివాళి

చిత్రం—వి. లక్ష్మణ్ (హుస్నాబాద్)

గణపతి (వెల్లూరు)
ఫొటో—భరద్వాజ (మద్రాసు-14)

బాయిలర్‌లో నీళ్లను బకెట్‌లోకి తోడి బాత్‌రూమ్‌లో పెట్టింది గిరిజ. లోపలి కెళ్లాడు సుందరం.

"అత నెవరు, గిరిజా?" కాఫీ తాగుతూ అడిగాడు. అది పురుగు—తొలుస్తుంది మనసును. తాగుతున్న కాఫీని పక్కకు తప్పించి సుందరం కేసి ఓ మారు చూసి తిరిగి కాఫీ కేసి చూసింది గిరిజ. మాట్లాడలేదు. గ్లాసు పక్కన బెట్టి గిరిజ మోమును చేతుల్లోకి తీసుకున్నాడు.

"గిరిజా! ని న్నిలా ఇంత అందంగా చూస్తుంటే అతను గుర్తుకు వస్తాడు. ఇంత సౌందర్యం నాది కాదనే భ్రమ మనసును హింసిస్తుంది. నేను మనసు లేని మొరుసువాణ్ణయితే ఎంత బాగుండేది!"

గిరిజ మాట్లాడలేదు. బొమ్మలా కదలకుండా కూర్చుంది. తాగిన గ్లాసులు తీసుకుని పోబోతున్న గిరిజ చేయి పట్టి ఆపాడు సుందరం. "మీ అక్కయ్య లందరూ వస్తున్నారుట. మీ నాన్నగారు చెప్పారు. సామానులు సర్ది రెడీగా ఉండు. మీ నాన్నగారి ఇంటికి వెళదాం."

తల తిప్పి కుడి భుజం నుండి సుందరాన్ని చూసి చేయి విడిపించుకుని వెళ్లిపోయింది గిరిజ.

"ఇంకా ఇలాగే ఉన్నావేం?" ఆశ్చర్యంగా అడిగాడు సుందరం, బజారునుండి పూలు పండ్లతో వచ్చి గిరిజ ఇంకా తయారు కాకపోవటాన్ని గూర్చి.

"ఏద్దు. మానేద్దాం. నాకు వెళ్లటం ఇష్టం లేదు." మెల్లగా పలికింది గిరిజ.

"ఏం? ఎందుకని?"

"అక్కడకు వెళ్లిన దగ్గరి నుండి మీరు మళ్లీ అత నెవరని గోల పెడతారు. విన్నవాళ్లు—మీరు కాక నా జీవితం మరో జీవితంతో పెనవేసుకుందని... అదో నింద. వద్దు లెండి. మానేద్దాం."

గిరిజకు దగ్గరగా వెళ్లి తన రెండు చేతుల్ని ఆమె మెడ వెనక కలిపి తనతో మోమును పైకెత్తి మోములో ముఖం పెట్టి అడిగాడు: "నన్ను నమ్మలేవా?"

'నన్ను మీరు నమ్మారా? మిమ్మల్ని నేను నమ్మటానికి?' అని అడగాలని పించింది. కాని, అడగలేదు. తను స్త్రీ కావటం వల్లనో? అతణ్ణి ద్వేషించటం వల్లనో? కళ్లెత్తి భర్త ముఖం లోకి నిర్మలంగా చూసింది. "మిమ్మల్ని నమ్ముతాను."

* * *

"వెల్‌కమ్, మరిదిగారూ! వెల్‌కమ్." సుందరం, గిరిజ వెళ్లేసరికి రాజారావుగారి సిలుగురి కూతుళ్లు, అల్లుళ్లు స్వాగతం పలికారు.

సుందరం నవ్వుగా నవ్వాడు. గిరిజ అక్కల్ని కావలించుకుని భర్త కేసి ఓ సారి చూసి లోపలికి వెళ్లిపోయింది. సామానులు లోపలకు తీసుకువెళ్లాడు నౌకరు. రాజారావు రు వచ్చి పలకరించారు సుందరాన్ని — ఎలా ఉంది హాస్పిటలని. కాఫీ టిఫిన్లు పూర్తయినాయి. గిరిజ మరి తిరిగి కనుపించలేదు.

"గిరిజా!" గది దాకా వచ్చి పిలిచాడు సుందరం. అక్కల మధ్య కూర్చున్న గిరిజ ఉలికిపడి భర్త కేసి చూసింది. నమ్మిన మగవాడు నమ్మకాన్ని సడలిస్తున్నాడా?

"నే హాస్పిటలు దాకా వెళ్లి వస్తాను. మరో గంటలో వస్తాను."

హమ్మయ్య. "ఇప్పుడే వెళ్లాలా?" భర్త కోటు కాలరు మీద పాకుతున్న పురుగును తీసివేసింది.

పురుగు కాదు, నలక.

"వెళ్లాలి." వెళ్లబోతున్న భర్త నాపింది గిరిజ. "నే నిప్పుడేమనుకున్నానో తెలుసా— మీరు పిలవంగానే? మళ్లీ భయం వేసింది."

నవ్వి, ఆమె తలను మృదువుగా తట్టి బయటకు వెళ్లాడు, రాజారావుగారితో చెప్పి.

హాస్పిటలు. సుందరం వెళ్లటంతోనే డిప్తీరియా పిల్లవాడిని చూశాడు. హీ ఈజ్ ఆల్‌రైట్. హాస్పిటలంతా ఓ మారు విజిట్ చేశాడు. సత్య, మూర్తి, వెంకట్రావ్—అందరూ హాస్పిటలంతా కనిపిస్తూనే ఉన్నారు. తను చేయవలిసింది, ప్రత్యేకంగా చూడవలసింది ఏమీ కనుపించలేదు సుందరానికి.

మనసున తిరిగి గందరగోళం. అతడి చేతుల మధ్య ఆ కాగితం. డైరీలో పేజి. గిరిజను తను నమ్మాలా? గిరిజ చెప్పింది నిజమేనా? అతను అనేవాడు లేడా? తనకంటే బాగుంటాడా? తత్త్వ స్నేహమేనా? అత నామెను తాకాడా? తాకితే తను భరించగలడా? వద్దు. . . అలా జరిగకూడదు.

"సుందరం!" ఉలికిపడి జేబులో కాగితం పెట్టుకుని వాకిలి కేసి చూశాడు. ఎదురుగా సత్యవతి! "అలా ఉన్నావేం, సుందరం?" ఓదార్పుగా అడిగింది.

నిన్నటినుండి సుందరం ప్రవర్తన సత్య కర్థం కాలేదు. ఏం జరిగింది? భార్యా భర్త లిద్దరూ కొట్లాడుకున్నారా? అలా సుందరాన్ని ఊహించటం సబబని పించలేదు సత్యకు.

"గుండెలనిండా లావా ఉడుకులోంది, సత్యా!"

"అసలేం జరిగింది?"

"నిన్ను కావలించుకుని ఏడవాలనిపిస్తోంది, సత్యా!" చటుక్కున వేణుగోపాల్ గుర్తుకు వచ్చాడు సుందరానికి. తను, సత్య ఎంత క్లోజ్‌గా ఉంటారు! అది వేణుగోపాల్‌కి తెలుసు. అత డెంత పరకాన్ని అనుభవిస్తున్నాడో? తమను గురించి ఎన్ని పుకార్లు? ఇవన్నీ విన్నప్పుడు వేణుగోపాల్ గుండెల్లో ఎన్ని అగ్నిపర్వతాలు బద్దలు కావాలి? రేణు ఎన్నిసార్లు తను పరిచయాన్ని అవమానంగా వర్ణించలేదు?

"ఏమిటి సుందరం, ఏ బాధ?" సుందరానికి దగ్గరగా వస్తూ అడిగింది సత్యవతి.

"వద్దు. వద్దు, సత్యవతి. నే హాస్పిటల్లో ఉండలేను. ఇంటికి వెళతాను. రాజశేఖరంగారు వస్తే చెప్పు." బయటకు చకచకా నడిచాడు సుందరం. సత్య వింతగా చూసింది సుందరాన్ని.

హాస్పిటల్లో ఫోను దగ్గరగా వెళ్లాడు సుందరం. వేణుగోపాల్‌కు డయల్ చేశాడు.

"హలో! వేణూ. . ."

"ఎస్. ఎవరూ? సుందరం! కనిపించటం మానేశావేం?"

"వేణూ! ఆయామ్ సారీ! రియలీ వెరీ సారీ. నే ఇన్నాళ్లూ సత్యతో అతిగా ప్రవర్తించటం ఎంతతప్పో ఇప్పుడూహించ గలుగుతున్నాను. తప్పు చేయకపోయినా, నీ కెంత బాధో నాకు తెలుసు. ఆయామ్ సారీ. . . ఉంటాను."

ఫోను పెట్టేసి వెనక్కు తిరిగాడు సుందరం. ఎదురుగా భాస్కరం. "డాక్టర్!"

ముఖాన్ని తుడుచుకున్నాడు సుందరం. నవ్వును ముఖం మీదకు తెచ్చుకున్నాడు. గులాబీ తీసుకున్నాడు. "ఎక్కడికి, డాక్టర్, వెళుతున్నారు?"

"విశ్రాంతికి, భాస్కరం!" పిలవంగా నవ్వాడు సుందరం.

"యూ పీప్స్ రిజిడ్." సుందరం చేతిని తాకి చూశాడు భాస్కరం. "ఎందుకో వర్రీ అవుతున్నారు. ఏమిటది?"

"నో. నథింగ్."

"పోనీ నా గదికి రండి."

"మీ గదికా?"

"అవును. కమాన్."

* * *

"కూర్చోండి, డాక్టర్!"

"భాస్కరం! డాక్టర్ అని మాటి మాటికి పిలవకు. సుందరం అను. నా పేరుకన్నా డాక్టరు పదమే బాగుందా?"

"ఛ. . . అదికాదు, డాక్టర్. సారీ, సుందరం. మీరు కూర్చోండి. నే నిప్పుడే వస్తాను."

ఫ్లాస్కు తీసుకుని కిందకు వెళ్లాడు భాస్కరం.

చటుక్కున ఆగిపోయాడు సుందరం, పుస్తకాల షెల్ఫులో పుస్తకాలను చూస్తూ. ఎదురుగా పుస్తకాల వెనక డైరీ. ఎందుకో ఈ మధ్య డైరీ అంటే భయం వేస్తూంది. అది డైరీ. తాక కూడదు. అది కాన్ఫిడెన్షియల్. పెర్సనల్. రహస్యం. మనసు తొందర పెడుతూంది. వణుకుతున్న చేతులతో డైరీ పేజీ తిప్పాడు. గ్రీను ఇంకు అంతటా. పేజీల మధ్య గిరిజ పేరు.

మెట్లమీద శబ్దం అవుతూంది. ఎలా? డైరీని చదవాలి? తను తీసుకు వెళ్ళాలి. ఎలా? అతడు వస్తున్నాడు. అర్జెంట్. చటుక్కున డైరీని బొడ్లో దోపుకున్నాడు.

"సారీ! కొంత ఆలస్య మయింది." ముఖం తుడుచుకున్నాడు సుందరం. కళ్ళు తాగాడు.

"ఇక వెళతాను." లేచాడు సుందరం.

"అప్పుడేనా?"

"ఎస్. వెళతాను. హాస్పిటలులో కొంత పనుంది. వెళతాను. బై." బయటకు వెళ్ళాడు సుందరం. వెళుతూ గదిలో ఉన్న భాస్కరం చెల్లెలు ఫోటో చూశాడు. అవును. ఆ ఫోటో ఎక్కడో చూశాడు. హాస్పిటలుకు వచ్చిన తదుపరి ఆ ఫోటో ఎక్కడ చూశాడో అర్థమైంది. ఆ ఫోటో 'నాట్లీవుడ్'ది. హాలీవుడ్ స్టార్‌ది. అంటే అతడికి చెల్లెలు లేదన్న మాట. బ్రూట్! ఎంత నాటక మాడాడు!

"డాక్టర్! ఇప్పటికి రెండు సార్లు రాజశేఖరంగారు రడిగారు. ఇంటికి ఫోను చేస్తే ఎవరూ ఫోను ఎత్తలేదట." హాస్పిటలుకు సుందరం రాగానే సర్దు చెప్పింది.

తల ఊపి సైకి పోతూ బాడ్లో డైరీని పాంటు జేబులోకి మార్చుకున్నాడు.

"గుడ్‌మార్నింగ్, సర్!"

"ఓ! సుందరం! వచ్చేశావా? దయన్మెంటు హాస్పిటల్ చీఫ్ రమణ రావు నీ కోసం రెండు సార్లు ఫోను చేశారు. ఓ సారి నిన్ను కలిసించమన్నారు."

"వస్తుడే వెళతాను."

తల ఊపాడు రాజశేఖరం.

ఆ రోజు పదకొండు గంటలకు తన హాస్పిటలు ప్రైవేటు రూములో డైరీలోని సెప్టెంబరు పదిహేనవ తేది పేజీ తిప్పాడు.

. . . సుందేమోవని ఆతతో లెటరు పూర్తి చేశాను. కాని, పంపే తెగింపు లేకపోయింది. లెటరు చించేశాను. నేను అసమర్థుణ్ణి. ఇలా నేను అనుకోవటం, కావటం ఎన్నో సారో నా జీవితంలో! అసలు నా కే మర్యాదుంది గిరిజ అంటే ఇష్టపడటానికి, గిరిజకు ఉత్తరం వ్రాయడానికి? తను కలిగినవారి బిడ్డ. అందంగా ఉంటుంది. నా కా అర్హతలు, లక్షణాలు ఉన్నాయా?' పేజీలు తిప్పాడు సుందరం.

'నిన్న గిరిజ చేయి తగి బాగా రక్తం కారిందిట. వాళ్ళింట్లో పనిచేసే కుర్రాడు చెప్పాడు. గిరిజ చేయి తగిందంటే నా మనసులో ఎందుకు కలుక్కుమంది? అసలు త నెందుకు అటువంటి పని చేయాలి? ఇంట్లో నౌకర్లేమయారు? గిరిజ తన కేమవుతుంది. పిల్లవాడు చెప్పాడు. గిరిజ ఇప్పుడు తరహా ఆడపిల్లల జాతికి చెందింది కాదట. ఎ మాటర్ ఆఫ్ ఇన్ఫోపెన్స్. మరి నె నెంత పిచ్చివని చేయబోయాను! లెటరు వ్రాదా మనుకున్నాను. వ్రాసినట్లయితే ఎంత పొరపాటు జరిగేది! గిరిజ స్త్రీ కాదు, దేవత. ఏంజల్. పెరాఫ్. నింఫిక్.'

మరో పేజీ.

విషాదలహరి

చిత్రం— బి. ఎల్. రామాంజనేయులు (గుంటూరు)

'గిరిజకు పెండ్లి చూపులా? నిన్న రాత్రంతా నిద్ర పట్టలేదు. దేవతలకు కూడా వివాహమా? వారు పబ్లిక్ ప్రాపర్టీ కాదా? ఎందు కీ వ్యథ నాకు? గిరిజను తెలుసా. తనను అమితంగా ఇష్టపడే వ్యక్తి ఒకరు ఉన్నారని? ఎలా తెలుస్తుంది? ఎందుకు తెలియాలి? కనీసం ఒక్క సారయినా గిరిజతో మాట్లాడగలనా?'

పేజీలు చకచకా తిప్పేశాడు. ఏదో అర్థమవుతున్నట్లు, ముఖంలో ప్రసన్నత. మనసు తేటదనం.

'రాజ్యలక్ష్మి మెమోరియల్ హాస్పిటల్ డాక్టరుట అందంగా ఉంటాడుట. అదృష్టవంతురాలు. గిరిజను మనసులో దీవించాను. అంతకు మించి నే నేం చేయగలను? కండ్లవెంట నీరు చిప్పిలుతూంది. నేను గిరిజకు ఏమివ్వగలను? అసలు నే నెవరు తనకు? నే నిస్తే తీసుకుంటుందా? ఆ బిల్డింగ్ నుండి నా ఎకాం మార్చాను.'

వేరొక పేజీ.

'నిన్న హాస్పిటలుకు వెళ్ళి డాక్టరు సుందరాన్ని చూశాను. వెరీ యంగ్. బాగున్నాడు. గులాబీ ఇచ్చాను. ఈ రోజు కాకపోయినా, రేపయినా ఆ గులాబీ గిరిజ తలను మెరుస్తుంది. నమ్ముకిం. ఏమి టున్నాడు? ఎంత వ్యథగా అడిగాడు! గిరిజ అదృష్టవంతురాలు. చెల్లెలున్నట్లు నాటకమాడాను. కాని, ఎంత వంచించుకున్నాను నన్ను నేను ఆ వంచనకు!' ఐదవ తేది.

'రేపు తన వివాహమట. నన్ను రమ్మన మన్నాడు. రాకుండా ఎలా ఉండగలను? వెళతాను. వెళ్ళాలి. రేపు దేవత వివాహం.'

ఇరువది రెండవ తేది.

'పదిహేను రోజుల తరవాత సుందరం గిరిజతో కలిసి బెంగుళూరు ఊటీ తిరిగి వచ్చాడు. నమ్మాను. వా అవతారాన్ని చూపి ఏమి టీ సిక్‌నెస్ అని అడిగాడు. ఆ పదిహేను రోజులు గిరిజకూ, అతడికి మధ్య జగ్గరితనాన్ని రాత్రిపేళ ఆలోచిస్తుంటే. . . నిద్ర లేక మానసిక వ్యథ మనిషిని క్రుంగదీసిందని అతడి కేం తెలుసు? ఎంత మంచివాడు! ఒళ్ళంతా పరీక్ష చేశాడు జబ్బు కోసం!'

ఇరువదిఅయిదవ తేది.

'ఎన్నో రోజులుగా నే కలలు గన్న రోజు నాకు కలిగేలా చేశాడు డాక్టర్ సుందరం. అతడు దేవుడు. అతణ్ణి ఎలా మరిచిపోతాను! గిరిజతో మాట్లాడాను. అది చాలు, ఈ జీవితానికి. గిరిజ తలలో నే ఇచ్చిన పూవు చూపించాడు. నే విచ్చిన ప్రతి పూవు గిరిజ తల నలంకరించబడుతూందన్న మాట. నే తాకి స్పృశించిన పూవు తను తాకి తలనుంచుకుంటూ ఉందన్నమాట. భగవంతుడు ప్రత్యక్షమయితే వర మడగమంటే అవి తన పూవుగా మిగిలాలంటా!'

ఇరువదిఆరవ తేది.

'డాక్టర్ గదికి వచ్చాడు. బుచ్చిబాబు ఇష్టమా? అన్నాడు. అభిప్రాయం అడిగాడు.

అతడి కేం తెలుసు. గిరిజకు బుచ్చిబాబు ఇష్టమని, అంటుకు మేకొన్నానని? 'నాట్లీవుడ్ ఫోటో మారి చెల్లెలా అన్నాడు. ఏమని చెప్పాలి? తల ఊపుకు కించపడుతూ. నమించాలి.'

ఒకటవ తేది.

'ఓ పేజీ డైరీలోని మిగిలిపోయింది. గాలికి ఎగిరిపోయింది. నిన్న రాత్రి నిద్ర పట్టలేదు. అది మంటలాగా దొరికితే... తను పెండ్లయిన స్త్రీ. తను గురించి ఎక్కడా ఏమీ వ్రాయకూడదు. తప్పు. మానేయాలి. బలహీనతను మించిన పాపం లేదు. అణచాలి!'

* * *

"12 గంటలు కావస్తుంది. సుందరం జాడలేదు. అసలు మ మ్మెందుకు పంపించావు హాస్పిటలుకు?" కూతురి మీద విరుక్కున్నాడు రాజారావ్.

"అదికాదు, నాన్నగారూ..." గిరిజ ఏదో చెప్పబోయింది.

"గిరిజా!" ఎదురుగా భర్త సుందరం. అతడి ముఖం నిండా వేయి జ్యోతుల వెలుగు.

"నాన్నగారూ! వారు వచ్చేశారు." ఫోను దగ్గరికి పోబోతున్న తండ్రిని పిలిచింది గిరిజ.

"సారీ! అయామ్ లేట్." క్షమాపణగా చూశాడు సుందరం మామగారిని.

"వెళ్ళు. వెళ్ళి డ్రెస్ మార్చుకుని రా?"

గిరిజ చేయి పట్టుకుని అంతమంది ముందునుండి గదిలోనికి లాక్కుపోయాడు సుందరం.

"ఏమిటిది?" కావలించుకున్న భర్తను అయోమయంగా చూసింది.

అతడు మాట్లాడలేదు. కండ్ల మధ్య నీటి చెమ్మ. "నన్ను క్షమించు, గిరిజా, క్షమించు."

ఆమె పీపు చుట్టూ చేతులు బిగిస్తూ చెవులకు దగ్గరగా గొణిగాడు సుందరం. అతడి చుట్టూ చేతులు పెనవేసి కావలించు

నభోమండలం

ఫోటో— ఎన్. శివన్నారాయణ (గుంటూరు)

కోవటం మినహా మరేం మాట్లాడ లేదు గిరిజ. అత డెందుకో పశ్చాత్తాప పడుతున్నాడు. గిరిజ కా డైరీ ఇచ్చాడు, కొద్ది క్షణాల తరవాత. రాజారావు ఓ మారు వచ్చి తొంగి చూసిపోయాడు.

* * *

"ఇదే ఇల్లు." సుందరం కారు దిగాడు. తనూ అతడి వెనకనే దిగింది గిరిజ. గిరిజ చేయి పట్టుకుని గేటు లోనికి నడిపించాడు సుందరం. భాస్కరం గది తలుపు తాళం వేసి ఉంది.

"తాళం వేసి ఉందే?" గిరిజ మాటలకు కొన్ని క్షణాలు జవాబివ్వ లేదు సుందరం.

ఇంటియజమాని వాకిట వాలుకుర్చీలో పరుండటం చూశాడు సుందరం.

"పైగదిలో భాస్కరం అని. . ."

సుందరం మాట పూర్తికాకముందే ఇంటి యజమాని చుట్టను నోటినుండి తీసి కొనను ఉమిశాడు. "ఇంతకుముందే అది ఖాళీ చేశాడు, బాబూ!"

"ఖాళీ చేశాడా?" అర్థమయింది సుందరానికి. తను పోయిన తరవాత డైరీ వెతుక్కుని ఉంటాడు. విషయం అర్థమై ఉంటుంది. "ఎక్కడకు వెళ్లాడో ఏమయినా తెలుసా?"

"రిక్షావాడితో స్టేషను కంటోంటే విన్నాను, బాబూ! ఇపుడే వెళ్లింది."

కారు స్టేషను ముందాపాడు సుందరం. గిరిజ చేయి అందుకుని మెట్ల కేసి పరుగుతీశాడు.

"టు ప్లాట్‌ఫారమ్ టికెట్స్. కమాన్, గిరిజా!"

మెయిలు ప్లాట్‌ఫారమ్ మీద సిద్ధంగా ఉంది. ప్లాట్‌ఫారం అంతా జనం కిక్కిరిసి ఉన్నారు. ఏ పెట్టెలో ఉన్నట్లు భాస్కరం? ప్రతి పెట్టె మెతుక్కుంటు ముందుకు పోయాడు సుందరం గిరిజతో.

దూరంగా థర్డు క్లాసు కంపార్టు మెంటున కిటికీ దగ్గరగా కూర్చుని ఎడమ చేతిని గడ్డం కింద ఉంచుకుని శూన్యంలోకి చూస్తూ కనిపించాడు భాస్కరం.

"భాస్కర్!" ఉలికిపడి తల విదిల్చాడు భాస్కరం. ఎదురుగా. . .

చాలా క్షణాలు కండ్ల వార్పలేదు. వణుకుతున్న పెదాలను పంటికింద నొక్కి పట్టాడు.

"ఊరికి వెళుతున్నావా?" చాలా దయగా అడిగాడు సుందరం.

"అవును. . ." గొంతు పెకలించుకున్నాడు. బొంగురుగా ఉంది.

"ఇది నీ డైరీ." భాస్కరం చేతి కందించాడు సుందరం. మౌనంగా చూస్తూ నిలుచుంది గిరిజ.

"ఇంటికొచ్చాను. నువ్వు లేవు. స్టేషనుకు వచ్చినట్లు తెలిసి వచ్చాం." డైరీ పేజీలు తిప్పుతూ చూడసాగాడు భాస్కరం.

తరవాత కొన్ని క్షణాలు మౌనం మినహా మాటల్లేవు.

సుందరం గిరిజ కేసి చూశాడు. గిరిజ ట్రెయిన్ కంపార్టుమెంటు కిటికీకి దగ్గరగా భాస్కరం సమీపానికి వెళ్లింది. "త్వరలో తిరిగి వస్తావు గదూ, భాస్కరం?"

ఉలికిపడి కండ్లను పెద్దవి చేసి కనుపాపల్ని కదలనీయక చూశాడు భాస్కరం గిరిజను. బదులివ్వ లేదు. గిరిజ ప్రశ్నకు సుందరం జవాబిచ్చాడు. "తప్పకుండా వస్తాడు, గిరిజా! భాస్కరం! నువు తిరిగి వచ్చేవరికి ఇంచక్కని బహుమతి నీ కోసం ఎదురు చూస్తుంటుంది."

ట్రెయిను కూతేసింది. ప్లాట్‌ఫారం వలచబడింది.

"రావటం మానేయకు, భాస్కరం." అది గిరిజ. "వచ్చెయ్. చప్పు నొచ్చెయ్!"

భాస్కరం కండ్ల మధ్య గిరిజా, సుందరంల బొమ్మ మసకబారిపోయింది.

ట్రెయిన్ కదిలింది మెల్లగా.

భాస్కరం చేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా నొక్కాడు సుందరం. "సీ యు, డియర్!"

ట్రెయిన్‌తో నడవలేక ఆగి, చేతుల్ని కలిపి మోము మధ్యగా, పెదిమ లిడదీసి నవ్వింది. నమస్కరించింది గిరిజ.

భాస్కరంతో నడుస్తూ మాట్లాడు తున్నాడు సుందరం.

రైలు వెళ్లిపోయింది, ప్లాట్‌ఫారమ్ చివర సుందరాన్ని వదిలి. ✳